జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 14 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8



# గ్రూప్- 2 అభ్యర్థులకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు

**పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే (ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ) పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేత**



*భద్రాద్రి కొత్తగూడెం (కలెకరేట్ ), డిసెంబర్13 (ప్రజాజ్యోతి )*

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్–2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు,పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు మిగతా 2 లో...



# నాటి శ్రీకారమే... నేటి కలల సహకారమైంది...

**మంత్రి తుమ్మల ఆలోచనతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ ముఖచిత్రమే మారిపోయింది**

**వ్యవసాయ కళాశాల తుమ్మల మానస పుత్రిక**

**అన్ని రంగాల్లో ఇక్కడ చదివిన విద్యార్థులు**

**వ్యవసాయ ఉద్యానవన పంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా హబ్ గా మారింది**

**ఆధునిక వ్యవసాయంలో మంత్రి తుమ్మల చెరగని ముద్ర**

**ఇక్కడి రైతుల అభివృద్ధిపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సంతకం**

*అశ్వారావు పేట, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:*

అత్యధిక గిరిజన ప్రాంతం కలిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయ ఆధారిత రైతు కుటుంబాలు అత్యధికంగా జీవిస్తున్నాయి. అటువంటి ఈ ప్రాంతంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తే వ్యవసాయంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ముందు చూపుతో నేటి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాడు వ్యవసాయ కళాశాలకు శ్రీకారం చుట్టడమే నేటి కళల సహకారానికి సాధ్యమైంది. తుమ్మల ఆలోచనతో అప్పటి వరకు ఉన్న వ్యవసాయ ముఖచిత్రమే పూర్తిగా మారిపోయింది సందేహం లేదు. వ్యవసాయ ఉద్యానవన పంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా హబ్ గా మారింది అంటే కేవలం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలే మిగతా 2 లో...

# ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**




*భద్రాద్రి కొత్తగూడెం (కలెక్టరేట్ ) డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి )*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటరు నమోదు పై ప్రత్యేక దృష్టి సాధించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు,జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ కు వచ్చిన ఆయనకు మొదట జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,ఐటీడీఏ పీవో రాహుల్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఎన్నికల విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఈఓ మాట్లాడుతూ జిల్లాలో నూరు శాతం ఓటరు నమోదు కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేయాలని సూచించారు,ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు మిగతా 2 లో...

# ఇష్టారీతిన వ్యవహరిస్తే సహించేది లేదు

**నిబంధనల ప్రకారం పనులు చేయండి**

**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల**



2 లో...

# మళ్లీ పేలిన తూటా...

**వరుస ఘటనలతో వణుకుతున్న మన్యం**

**బీజాపూర్ లో ఎన్ కౌంటర్**

**- ఇద్దరు మావోయిస్టుల మృతి**



*చర్ల, డిసెంబర్ 13, (ప్రజాజ్యోతి ):*

కేంద్ర రాష్ట్ర పోలీస్ భద్రత బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరుగుతున్న వరుస ఎన్కౌంటర్లలో భద్రతా బలగాలు మావోయిస్టులను భారీ సంఖ్యలో మట్టు పెడుతూ మన్యంలో మావోయిస్టుల కోసం జల్లెడ పడుతూ ముందుకు సాగుతున్నారు.శుక్రవారం నాడు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేండ్ర అటవిప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరగగా ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.నెండ్ర అడవుల్లో పెద్ద సంఖ్యలో నక్సల్స్ సంచరిస్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా బీజాపూర్ జిల్లా పోలీసులకు సమాచారం అందడంతో పోలీసు అధికారులు సిఆర్ పిఎఫ్,బస్తర్ ఫైటర్స్, ఉమ్మడి బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కోసం పంపడం జరిగిందని, కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భద్రతాబలగాలకు, మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మిగతా 2 లో...

## గ్రూప్-2 అభ్యర్థులకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు

(మొదటి పేజీ తరువాయి...)

అనుమతి లేదన్నారు,పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు,హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు,డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే,అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు,పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని,పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని,పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని,అభరణాలు ధరించరాదని సూచించారు,పరీక్షార్థులు మెహిందీ,తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు, పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను,బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు,పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు,అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు,అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

చేసుకునేలా చూడాలన్నారు,దివ్యాంగులు,ట్రాంజెండర్లను గుర్తించి నేరుగా అధికారులే వెళ్లి ఓటు కోసం దరఖాస్తుకు అవగాహన కల్పించాలన్నారు. అలాంటి దరఖాస్తులను ఈనెల 25 లోపు పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు. బిఎల్వోలు ప్రతీ రికార్డును అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు,వివిధ రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ సలహాలు సూచనలను తీసుకోవాలని చెప్పారు,బిఎల్వో వ్యవస్థను మరింత ప్రతిష్టపరిచేలా చూడాలని తాసిల్దార్లకు సూచించారు, ఎమ్మెల్సీ ఓటర్ నమోదును మరింత చురుగ్గా నిర్వహించాలని ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఇతర ప్రాంతాల్లో ఉంటే పరిశీలన చేసి వారికి అవగాహన కల్పించాలని సీఈవో చెప్పారు. ఓటరు నమోదుతో పాటు సవరణల్లో భాగంగా మార్పులు, చేర్పులు,ఓటరు గుర్తింపు కార్డుల జారీ వంటివి ఎప్పటికప్పుడు చేపడుతూ ప్రజలకు సహకరించాలని అధికారులకు ఆదేశించారు,ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని,ఓటరు నమోదు ప్రక్రియ, సవరణల వంటి వాటిపై ఎప్పటికప్పుడు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు,అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వారీగా పోలింగ్ కేంద్రాలు,ఓటర్లు వివరాలు,గతంలో ఓటరు నమోదు కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు,ప్రస్తుతం చేపడుతున్న అంశాలను సీఈఓ వివరించారు,ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన తహసిల్దార్లు,ఎన్నికల విభాగం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్లీ పేలిన తూటా ...

(మొదటి పేజీ తరువాయి...)

మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు, ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు, అంతేకాకుండా ఈ ప్రాంతంలో అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టులు కవ్వాసి హంగా, సొమద కల్ముల పై బాసగూడ పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు నమోదయ్యాయని అన్నారు.సొమదా కల్మ పై ఆవుపల్లి పోలీసు స్టేషన్ లో శాశ్వత వారెంట్ పెండింగ్ లో ఉండగా అతనిపై లక్ష రివార్డు ఉందని కాగా తిమ్మాపూర్ అంగన్ వాడీ కార్యకర్త హత్య ఘటనలో ప్రమేయం ఉందన్నారు.ఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు 12 బోర్ సింగిల్ షాట్ గన్,కంట్రీమేట్ గన్, 5 కిలోల టిఫిన్ బాంబ్, ప్రింటర్స్,మావోయిస్టు యూనిఫాం,వైర్ లెస్ సెట్ , బ్యాటరీలు,సాహిత్య పుస్తకాలు,ఇతర వస్తువులు లభించినట్లు ఆయన తెలిపారు.

# నాటి శ్రీకారమే... నేటి కలల సహాకారమైంది...









(మొదటి పేజీ తరువాయి...)

కారణమని ఈ ప్రాంత ప్రజలను ఎవరిని అడిగినా తెలుస్తుంది.శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నేడు అదే కళాశాలకు 60 ఏళ్ళ వసంతాలకు రావడం యాదృచ్ఛికమే అయినా ఈ ప్రాంత రైతులకు ప్రజలకు ఓ తీపి జ్ఞాపకంలా గుర్తుండిపోతుంది. హైదరాబాద్ లోని రాజేందర్ నగర్ తర్వాత అశ్వారావుపేట లోనే ఈ కళాశాల ప్రారంభోత్సవం జరుపుకుంది అంటే కేవలం తుమ్మల కృషి పట్టుదలే కారణం.

### వ్యవసాయ కళాశాల తుమ్మల మానస పుత్రిక

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తొలి నుంచి వినూత్నమైన ఆలోచనలతో అక్కడి ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఆలోచిస్తారటంలో ఆయన చేపట్టిన అనేక సంస్కరణలే నిదర్శనం. అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంత్రిగా విధులు చేపట్టిన తుమ్మలను మీకు ఏమి కావాలి బ్రదర్ అని అడగగానే నా ప్రాంతానికి వ్యవసాయ కళాశాల మంజూరు చేయమని అందుకు కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పడంతో తుమ్మల నాగేశ్వరరావు నిబద్ధత ఆలోచనలు నచ్చిన ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తక్షణమే వ్యవసాయ కళాశాలను మంజూరు చేశారు. 1989వ సంవత్సరంలో శంకుస్థాపన చేసి తొలి సంవత్సరం 35 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల నేడు 475 మంది విద్యార్థులతో నిర్వహించబడుతుందంటే మంత్రి తుమ్మల ప్రణాళిక ఏంటో అర్థమవుతుంది.

### అన్ని రంగాల్లోనూ ఈ కళాశాల విద్యార్థులు

విద్యార్థులు చదువుకునేందుకు ఇక్కడ మంచి వాతావరణం ఉంటుంది అని గమనించిన మంత్రి తుమ్మల పట్టుబట్టి ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు నాంది పలకడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖచిత్రమే మారిపోయింది. గత 35 సంవత్సరాలుగా ఇక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలకు వెళ్లారు ఐఏఎస్ ఐపీఎస్ ల నుండి రాజకీయ ఆర్థిక రంగాలలోనూ కొలువుతీరి ఉన్నారు. నల్గొండ ఖమ్మం వరంగల్ వంటి జిల్లాలలోని వ్యవసాయ అధికారులలో ఇక్కడ చదివిన విద్యార్థులు 85% ఉన్నారంటే ఈ కళాశాల గొప్పతనం ఏంటో అర్థం చేసుకోవచ్చు. 254 ఎకరాలలో వ్యవసాయ కళాశాల విస్తరించి ఉండటంతో విద్యార్థులకు వ్యవసాయ ఉద్యానవన పంటలపై అవసరమైన అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటన చేయించడం కూడా కలిసి వస్తుంది.

# ఇష్టారీతిన వ్యవహరిస్తే సహించేది లేదు

**అశ్వారావు పేట, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిబంధనల ప్రకారం చేయాలని మంత్రి తుమ్మల అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో పర్యటించిన తుమ్మల ప్రధాన రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రెన్ పనులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో ఇష్టరీతన వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని, చేసే పనులు నాణ్యతతో పాటు నిబంధనలను ప్రకారం చేయాలన్నారు. రహదారి వెంబడి అపరిశుభ్రంగా ఉండడంతో సెక్రెటరీని ప్రధాన రహదారే ఇంత అపరిశుభ్రంగా ఉంటే ఊరంతా ఎలా ఉందని పనులు చేయించడంలో ఇంత నిర్లక్ష్యంగా ఎందుకుంటున్నారని మండిపడ్డారు. తక్షణమే శుభ్రం చేయిస్తానని సెక్రెటరీ చెప్పడంతో ఇప్పటివరకు ఎందుకు చేయించలేదని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థికి లాప్ టాప్ అందజేత



**ఇల్లందు, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** ఖమ్మం ఎస్బిఐటిలో బీటెక్ చదువుతున్న కందాల రీతిక్ కు శుక్రవారం చేతన ఫౌండేషన్ ద్వారా లాప్ టాప్ ను మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ వ్యవస్థాపకులు దిండిగల రాజేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ నిరుపేద కుటుంబానికి చెందిన కందాల రితిక్ ఖమ్మం ఎస్బిఐటిలో బీటెక్ సిఎస్ఈ తృతీయ సంవత్సరం విద్యను అభ్యసించేందుకు లాప్‌టాప్ అందుబాటులో లేని కారణంగా చదువును కొనసాగించలేని పరిస్థితిలో తమ కుమారుడు ఉన్నాడనే విషయాన్ని అతని తల్లిదండ్రులు తెలపడం జరిగిందన్నారు. అట్టి విషయాన్ని దేశంలోని ఎందరో నిరుపేద విద్యార్థులకు సహాయం అందజేస్తున్న చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెనిగళ్ళ రవికుమార్ దృష్టికి తీసుకెళ్లగా, వారు అందించిన లాప్ టాప్ ను విద్యార్థికి అతని తల్లిదండ్రుల సమక్షంలో అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలోని ఎందరో నిరుపేద ప్రతిభావంతులకు ఉన్నత చదువులలో రాణించేందుకు తమ పేదరికం అడ్డు రావడంతో చేతన ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాలలో ప్రతిభావంతులు, అంగవైకల్యంతో బాధపడుతున్న విభిన్న ప్రతిభావంతులకు కావలసిన కృత్రిమ అవయవాలు, వీల్ చైర్స్, ఎలాంటి కుటుంబ పోషణ లేని నిరుపేద కుటుంబ మహిళలకు వారి జీవనోపాధికి కుట్టు మిషన్లు అందజేయడం అనేది హర్షించదగ్గ విషయమన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో సైతం లక్షలాదిమంది కుటుంబాలకు నిత్యవసర సరుకులను చేతన ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ రంగనాథ్, సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, యండి. జాఫర్ హుస్సేన్, అజ్మీరా బావు సింగ్ నాయక్, దేరంగుల పోశం, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, సయ్యద్ బాబా, మునిగంటి శివ, పాలడుగు రాజశేఖర్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తహసీల్దార్ ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా రవికుమార్



**ఇల్లందు, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ (టిజిటిఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్ ను ఎంపిక చేశారు. శుక్రవారం కొత్తగూడెంలోని మధువన్ ఫంక్షన్ హాల్ లో రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు ప్రెసిడెంట్ ఎస్. రాములు, తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఏ) జనరల్ సెక్రటరీ వి. బిక్షం, విఆర్ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికే ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి శంకర్ శ్రీనులు హాజరై జిల్లా టిజిటిఏ జిల్లా కమిటీని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షునిగా ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్లుగా గుండాల తహసీల్దార్ ఇమ్మానియెల్, బూర్గంపహాడ్ తహసీల్దార్ ముజాహిద్, ఉపాధ్యక్షులుగా భద్రాచలం డిఏఓ బి. గన్య నాయక్, కొత్తగూడెం డిఏఓ కె. రాజారావు, టేకులపల్లి తహసీల్దార్ నాగభవాని, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దమ్మపేట తహసీల్దార్ నరేష్, కరకగూడెం తహసీల్దార్ నాగప్రసాద్, జాయింట్ సెక్రటరీగా చంద్రుగొండ తహసీల్దార్ సంధ్యారాణి, కోశాధికారిగా మణుగూరు తహసీల్దార్ వి. రాఘవ రెడ్డి, అడ్వైజరీ బోర్డు చుంచుపల్లి తహసీల్దార్ పి. కృష్ణ, చర్ల తహసీల్దార్ యం. శ్రీనివాస్, ఈసి మెంబర్లుగా ఆళ్లపల్లి తహసీల్దార్ శకుంతల, జూలూరుపాడు తహసీల్దార్ స్వాతి బిందు, స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా భద్రాచలం తహసీల్దార్ టి. శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు ప్రెసిడెంట్ ఎస్. రాములు, తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఏ) జనరల్ సెక్రటరీ వి. బిక్షం, విఆర్ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికే ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి శంకర్ శ్రీనులు మాట్లాడుతూ టిజిటిఏ, టిజిఆర్ఎస్ఏ ఆవిర్భావ ఆవశ్యకత, గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం గురించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. నూతన రెవెన్యూ చట్టం గురించి, అన్ని క్యాడర్లలో ఉన్న ఉద్యోగుల సర్వీసు, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, ఎలక్షన్ బదిలీ విషయంలో సుదీర్ఘంగా చర్చించి తెలంగాణ రెవెన్యూ జేఏసీ చైర్మన్ వాళ్ళ. లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ తహసీల్దార్ ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా రవికుమార్ ఎన్నిక కావడం పట్ల ఇల్లందు పురప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

★ సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.

★ ప్రగతిశీల యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు




**టేకులపల్లి, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ లో విధులు నిర్వర్తిస్తున్నటువంటి కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని వారికి సమాన వేతనం కల్పించాలని తదితర డిమాండ్స్ గత మూడు రోజులు గా తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగల సంఘం నిర్వహిస్తున్న నిర్వహక ధర్నా కు ప్రగతిశీల యువజన సంఘం ( పి. వై. యల్) మద్దతు తెలియజేస్తుంది అని జరిగిందని పి. వై యల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో అంకితభావంతో పనిచేసినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు కనీస ఉద్యోగ భద్రత లేకుండా సమాన పనికి సమాన వేతనం లేకుండా ఎన్నో రకాల సమస్యల తోటి ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా కూడా ఈ ప్రభుత్వనికి అర్థం కావడం లేదా అని ప్రభుత్వం పై వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్య రంగంలో సమగ్ర శిక్ష అభియాన్ కీలకపాత్ర పోషిస్తుంది వారు ఆరోపించారు. అంతేగాకుండా సమగ్ర శిక్షలు పనిచేసినటువంటి ఉద్యోగులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ల ద్వారా వ్రాత పరీక్ష చే ఎంపిక కనబరిచిన వారిని కలెక్టర్ కమిటీ ద్వారా ఆయా స్థానాలలోకి తీసుకోవడం జరుగుతుంది. అయినా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20000 మంది ఉద్యోగులు పాఠశాల మెరిట్ కోసం కృషి చేస్తున్నారు. అటువంటి ఉద్యోగులను తమకున్న అనుభవం దృష్ట్యా వారిని ఇప్పటికీనా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వలు రెగ్యులరైజ్ చేయకపోవడం కనీస వేతనం కల్పించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఈ విషయమై వారు గత కొన్ని రోజుల నుండి నిరసన కార్యక్రమాలను చేస్తూ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.వారి ఆర్థిక వెనకబాటును మరియు స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పి. వై. యల్ తరపున వారికి మద్దతు తెలియజేస్తూ వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు భూక్య. లక్ష్మణ్, తోటకూరి. సతీష్ పాల్గొన్నారు.

## రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్నదాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వైద్యుడు మృతి





**టేకులపల్లి, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టారం గ్రామానికి చెందిన కంగాల లక్ష్మణ్ (38) గురువారం రాత్రి ఇల్లందు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా.. మార్గం మధ్యలో మండల పరిధిలోని తొమ్మిదో మైలు తండా సమీపంలోని మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి దిమ్మకు ఢీకొట్టి పక్కనే ఉన్న పొదల్లో పడిపోయాడు. రాత్రి కావడంతో స్థానికులు ఎవరు గమనించలేదు. తలకి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 13( ప్రజా జ్యోతి )** పినపాక మండలం జానంపేట గ్రామంకు చెందిన దాట్ల ఉషారాణి క్యాన్సర్ తో బాధపడుతు ఆర్థిక సహాయం కొరకు ఎదురుచూస్తుండగా... వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించారు. ఉషారాణి వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును సహాయం కోసం సంప్రదించగా ఈ విషయాన్ని అయన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు దృష్టికి తీసుకొనివెళ్ళగా సానుకూలంగా స్పందించి బాధిత మహిళ కుమార్తె నీలిమకు రూ. పదివేల చెక్కును భద్రాచలం క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, భద్రాద్రి దేవస్థానం విశ్రాంత కార్యనిర్వహణాధికారి వేగేశ్న రామకృష్ణంరాజు చేతులమీదుగా అందించారు. ఆర్థిక సహాయం అందించిన వసుధ ఫౌండేషన్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి ఉపాధ్యక్షుడు – అంగోత్ నగేష్ డిమాండ్

**పాల్వంచ, డిసెంబర్ 13(ప్రజా జ్యోతి ):** అప్పట్లో పిసిసి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి గారు వరంగల్ సభ సాక్షిగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, కానీ అధికారం వచ్చాక హామీలను గాలికి వదిలేశారు, 2019 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మినిమం టైం స్కేలు వర్తింపచేయాలని, అలాగే మహిళలకు సాధారణ ఉద్యోగులుగా 180రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలని వారిని గుర్తించి గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు రెగ్యులర్ చేయాలని, అలాగే మీకు సపోర్ట్ గా ఉంటామని మీ నిరావదిక దిక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి ఉపాధ్యక్షుడు – ఆంగోత్ నగేష్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గూగులోత్ బద్రు నాయక్, సేవాలాల్ యువసేన జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రతాప్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా సలహాదారు బాదావత్ బిచ్చ నాయక్ (మాజీ సర్పంచ్ ), నునవత్ రాజా, వీరేందర్ నాయక్ పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి పడిపుజా మహోత్సవం పూజల్లో పాల్గొన్న- కొత్వాల



**పాల్వంచ,డిసెంబర్13(ప్రజా జ్యోతి ):**

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని కారుకొండ రామవరం గ్రామంలో గురువారం రాత్రి అయ్యప్పస్వాములు,గ్రామస్థులు ఘనంగా అయ్యప్పస్వామి పడిపుజా మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.గురుస్వాములు అయ్యప్పస్వామి భక్తిగీతాలు ఆలపించారు, భజనలు చేశారు.గ్రామస్థులతో పాటు కొత్తగూడెం పట్టణం,ఎదురుగడ్డ, హేమచంద్రాపురం,సీతారాంపురం, బొమ్మనపల్లి,అనిశెట్టిపల్లి గ్రామాల నుండి అయ్యప్ప దీక్షాపరులు హాజరయ్యారు,పూజల్లో పాల్గొన్న కొత్వాలఅయ్యప్పస్వామి పడి పుజా మహోత్సవంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు,ఈ కార్యక్రమంలో కారు కొండ రామవరం గ్రామస్థులు కంకిపాటి సతీష్,మిరియాల వెంకన్న, ఏనుగుల వెంగళరావు,గుండ్ల రవి, ఏనుగుల పవన్,పాల్వంచ కాంగ్రెస్ నాయకులు వైవెంకటేశ్వర్లు,కందుకూరి రాము,దారా చిరంజీవి, పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కు వినతిపత్రం



**దమ్మపేట,డిసెంబర్13(ప్రజాజ్యోతి );**

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గల క్యాంప్ కార్యాలయంనందు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ క్రమంలో వెలుగు సీసీలు,వివోఏ లు,డ్వాక్రా ఉద్యోగులు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి,తమ సమస్యల పరిష్కారానికి వినతిపత్రాన్ని అందజేశారు.ఉద్యోగుల సమస్యలను కూలంకషంగా ఆలకించిన ఎమ్మెల్యే జారే సానుకూలంగా స్పందించి,సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్ళి, వారికి రావలసిన పెండింగ్ వేతనాలు త్వరగా విడుదలయ్యే విధంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హోమం,శాంతి పూజ

**పాల్వంచ(రూరల్ ),డిసెంబర్13(ప్రజా జ్యోతి ):**

శేఖరాంబంజర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హోమం, శాంతి పూజగ్రామ ప్రజలు నిత్యం సుఖం సంతోషాలతో వుండాలని ఆంజనేయ స్వామికి హోమం శాంతి పూజ నిర్వహించామని శేఖరాంబంజర్ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటి అధ్యక్షుడు బాణోత్ బాలు నాయక్ అన్నారు,భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ శేఖరాంబంజర్ గ్రామంలో అభయాంజనేయ స్వామిని ప్రతిష్టించి 24 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయంలో శాంతి పూజ హోమంతో పాటు అన్నదానం నిర్వహించామని తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమం లో గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో హాజరై దేవుని ఆశీస్సులు అందుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు సాయి,బాలు నాయక్,సురేష్నాయక్,రాజు నాయక్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# పేదలకు ఇందిరమ్మ గృహాల మంజూరులో అధికారులు సర్వేను వేగవంతం చేయాలి

**–రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ,డిసెంబర్13 (ప్రజా జ్యోతి ):**



తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపడుతున్న ఇందిరమ్మ పక్క గృహాల మంజూరులో అధికారులు సర్వేను వేగవంతం చేయాలనీ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,శుక్రవారం పాల్వంచలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో నారాయణ ను కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ కమిటీ లపై చర్చించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారాల్లో పేదలకు రూపాయలు 5 లక్షలతో ఇంటి నిర్మాణానికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాపాలన సభలలో దరఖాస్తులు స్వీకరించిందన్నారు. మంజూరు విషయంలో ప్రజలకు ఎ లాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు,ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,వై వెంకటేశ్వర్లు,ధర్మసోత్ ఉపేందర్, డిష్ నాగేశ్వరరావు,శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి,భూక్యా ప్రసాద్, నూనావత్ దేవా,గుగులోత్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సోనియానగర్ అక్రమ చర్చి విషయంలో వేగంగా స్పందించిన అధికారులు

**పాల్వంచ,డిసెంబర్13(ప్రజా జ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రఖండ లోని సోనియానగర్ గ్రామంలో అంగన్ వాడీకేంద్రానికికేటాయించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించి చర్చినిర్మించాలని ప్రయత్నించిన వారిని బజరంగ్దళ్ కార్యకర్తలు అడ్డుకుని,అక్రమంగా చర్చి నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిశంబరు 12న స్థానిక తహసీల్దారు కార్యాలయంలో,మున్సిపల్ కార్యాలయం లో ఫిర్యాదు(కంప్లైంట్) చేయటం జరిగింది, దీనిపై వేగంగా స్పందించిన మున్సిపల్ కమీషనర్ కె.సుజాత గారు ఈ రోజు ఉదయం సంబంధిత ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించడం జరిగింది, అనంతరం చర్చి ఫాస్టర్ పైన,చర్చి నిర్మాణానికి మట్టి తోలిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించడం జరిగింది,అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి గారు కూడా సంబంధిత స్థలాన్ని పరిశీలించి సానుకూలంగా స్పందించడం జరిగింది,వేగంగా స్పందించి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిపై చర్యలు తీసుకున్నందు మున్సిపల్ కమీషనర్ గారిని విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ కార్యకర్తలు గడిదేశి వెంకటేశ్వర్లు,గంగాధరి



సీత, వింజమూరి మురళీ, శ్రీరామోజు మధుసూదన చారీ, భూక్యా మోహన్,దాసరి మాధవరావు,నూకల సతీష అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు దేశం కోసం ధర్మం కోసం దేశ సంపదను కాపాడటానికి ఎలాంటి ఆపేక్ష లేకుండా పనిచేయడానికి సిద్దంగా ఉంటారని జిల్లా కార్యదర్శి గంగాధరి సీత గారు తెలియజేశారు.

# మినిమమ్ వేజెస్ బోర్డ్ మెంబర్ గా యారం పిచ్చిరెడ్డి

**జీఓ జారీచేసిన తెలంగాణ కార్మికశాఖ**

**రాబోయే యూనియన్ ఎన్నికలలో గెలుపు మాదే అంటున్న ఐఎన్టీయూసీ నాయకులు**

**బూర్గంపహాడ్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి ):**




తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి (మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్) సభ్యుడిగా సారపాక ఐటీసీ పేపర్ పరిశ్రమలోని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ యారం పిచ్చిరెడ్డి గురువారం నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర కార్మికశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ జీఓ నెం.21 జారీచేశారు. యారం పిచ్చిరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత మార్చిలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి అధ్యక్షుడిగా ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్ ను నియమించిన ప్రభుత్వం,తాజాగా గురువారం 12మంది సభ్యులను నియమించింది. కార్మికసంఘాల నుంచి ఐదుగురు,పరిశ్రమవర్గాల నుంచి ఐదుగురు,స్వతంత్ర సభ్యులు ఇద్దరిని నియమించారు. రాష్ట్రంలో పారిశ్రామిక,వాణిజ్య సంస్థల్లో పని చేసే లక్షలమంది కార్మికుల ప్రయోజనాల కోసం పనిచేసే 'రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి' జనక్ ప్రసాద్ అధ్యక్షతన మరో పన్నెండు మంది సభ్యులతో రానున్న రెండేళ్లపాటు కొనసాగుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ బోర్డ్ సభ్యులుగా కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులుగా సారపాక ఐటీసీ (ఐఎన్టీయూసీ) నుంచి యారం పిచ్చిరెడ్డి,నియమితులయ్యారు. ప్రస్తుతం యారం పిచ్చిరెడ్డి సారపాక ఐటీసీ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రస్థాయిలోని కనీసవేతనాల సలహా మండలి సభ్యుడి హోదాలో ప్రాతినిధ్యం వహించడం పట్ల ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, ఐటీసీ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు గోనె రామారావు, కార్యవర్గ సభ్యులు పర్మినెంట్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు హర్షం ప్రకటిస్తూ అభినందించారు.



# ఐటీసీ నూతన యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్ ను కలిసిన బూసిరెడ్డి

**బూర్గం పహాడ్,డిసెంబర్ 13, (ప్రజా జ్యోతి ):**

ఇటీవల ఐటిసి పిఎస్పిడీ భద్రాచలం యూనిట్ హెడ్ గా బాధ్యతలు స్వీకరించిన శైలేందర్ సింగ్ ను రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా తాజా మాజీ గవర్నర్, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రాములవారి శాలువా కప్పి సన్మానించారు. యూనిట్ హెడ్ శైలేంద్ర సింగ్ నేతృత్వంలో ఐటిసి పిఎస్పీడీ యూనిట్ మరింతగా అభివృద్ధి చెందాలని, కార్మిక శ్రేయస్సు ఇనుమడించాలనీ ఆయన ఆకాంక్షించారు. స్థానికులుగా సంపూర్ణ సహాయ సహకారాలు కంపెనీకి ఎల్లవేళలా అందిస్తామని డా.బూసిరెడ్డి వెల్లడించారు.



# మండలంలో మంత్రి తుమ్మల పర్యటన

### ఆల్లిపల్లి గ్రామంలో పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన మంత్రి







**దమ్మపేట, డిసెంబర్13(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు టెక్స్ టైల్స్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం మండల పరిధిలోని అల్లిపల్లి పంచాయితీలో విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో సుమారు 20లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతి భవనాన్ని ప్రారంభించిన మంత్రి, పంచాయితీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో నిర్మించిన పాఠశాలను,స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో నిర్మించిన సీసీ రోడ్డు కల్వర్టులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, సీనియర్ నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్, సహకార సంఘం అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు,వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణీ శ్రీనివాస్, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కుటీర పరిశ్రమలా తేనెటీగల పెంపకం

### –యువత జీవనోపాధికి ఐటీడీఏ సహాయ, సహకారాలు
### –ఐటీడీఏ పీవో రాహుల్







**భద్రాచలం, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి ):** తేనెటీల పెంపకం కుటీర పరిశ్రమలాంటిదని,వీటిని నెలకొల్పుకుని జీవనాధారం పెంపొందించుకోవడానికి వెసులుబాటు కల్పించుకుంటే తప్పనిసరిగా ఐటీడీఏ సహాయ,సహకరాలు అందిస్తుందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం తేనేటీగల పెంపకంపై మెళకువలు తెలుసుకోవడానికి రీసెర్చ్ సెంటర్ కు వెళ్లి వచ్చిన గిరిజన యువతీ, యువకులు తన చాంబర్లో కలిసిన అనంతరం వారికి పలు సూచనలు చేశారు. పూర్తిస్థాయిలో తేనెటీగల పెంపకంపై శిక్షణ పొందిన యువతకు పీఎంఈజీబీ ద్వారా తేనెటీగల పెంపకం యూనిట్ ఇప్పించేందుకు కృషిచేస్తామని, గిరిజనులు సేకరించే తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. తేనెఅమ్ముకునేందుకు ఐటీడీఏలోని మ్యూజియం వద్ద అనుమతులు సైతం ఇస్తామని యువతకు సూచించారు. కుటీర పరిశ్రమ నెలకొల్పేవారికి లైసెన్స్లు ఇప్పించడమే కాకుండా తేనెటీగలు పెంచుకోవడానికి ప్రతి యూనిట్ సభ్యులకు ఐదు బాక్సుల చొప్పున అందించి సేకరించిన తేనెకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనిని గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్ రాజ్ ఉద్యానవన అధికారి ఉదయ కుమార్, జేడీఎం హరికృష్ణ, హార్టికల్చర్ సైంటిస్ట్ లక్ష్మీనారాయణమ్మ, ఆర్గానిక్ కోఆర్డినేటర్ శివ, 21 మంది గిరజన యువతీ, యువకులు పాల్గొన్నారు.

# తూము కుటుంబానికి ఎమ్మెల్సీ సంతాపం



**భద్రాచలం, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని ప్రముఖులు అడుసుమిల్లి జగదీష్ మామయ్య తూము వెంకటేశ్వరరావు (తాతయ్య) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం సంస్కరణ సభకు ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు హాజరై తూము వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, మండల బీఆర్ఎస్ కన్వీనర్ ఆరోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ, కొల్లం జయప్రేమ్ కుమార్ , కోలా రాజు, గుంజా ఏడుకొండలు, వల్లూరుపల్లి వంశీకృష్ణ, కామిరెడ్డి రామకొండారెడ్డి, రవిచంద్ర, బెల్లం వేణు, శ్రీనివాసరావు, ఇమంది నాగేశ్వరరావు, బద్ది బాబి, డానియేల్ ప్రదీప్, అంబటికర్ర కృష్ణ, కొడాలి శ్రీనివాస్లు ఉన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి..అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు



**దమ్మపేట,డిసెంబర్ 13(ప్రజాజ్యోతి );** ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్లపెంట గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ గృహా సర్వేను ఆయన పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులందరికి ఇండ్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అర్హుల ప్రతి ఒక్కరి సమాచారం జాగ్రత్తగా సేకరించాలని ,అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్, స్థానిక నాయకులు, గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు.


## డా. బెల్లయ్య నాయక్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**టేకులపల్లి, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** హైదరాబాద్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ను మర్యాదపూర్వకంగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భూక్య చందర్ సింగ్ కలిశారు. అనంతరం వారితో ట్రైకార్ రుణాల నిధులు పెండింగ్ లో ఉన్న వాటి నిధులను వెంటనే విడుదల చేయాలని, అలాగే నూతన ఆర్థిక సంవత్సరానికి గాను అత్యధికంగా రుణాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎన్నికల కమీషనర్

**భద్రాచలం, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సుదర్శన్ రెడ్డి శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాలు లక్ష్మీతాయారు, శ్రీఅభయాంజనేయస్వామి వార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**–ఐటీడీఏ పీవో రాహుల్**




**బూర్గంపహాడ్,డిసెంబర్ 13, (ప్రజాజ్యోతి):**

నిరుద్యోగ గిరిజన యువకులు సమయాన్ని వృధా చేయకుండా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచించారు.శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని గౌతపురం కాలనీలోని ఐటిసి మిషన్ సునరకల్ స్కిల్ డెవలప్మెంట్ ఒకేషనల్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం యువకులకు అందిస్తున్న విద్యుత్ వస్తువుల మరమ్మత్తుల శిక్షణ లోని స్కిన్ డెవలప్మెంట్ శిక్షణల గురించి ఐటిసి జనరల్ మేనేజర్ చంగల్ రావుని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువకులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతో పాటు 60 రోజుల పాటు ఎలక్ట్రికల్ డెవలప్మెంట్ శిక్షణ శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు.ఐటీసీ ద్వారా అందించే కరెంటు శిక్షణ తీసుకొని తమ కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమందికి జీవనాధారం కల్పించేలా చూడాలని అన్నారు. కరెంట్ రిపేర్ చేసే సమయంలో చాలా జాగ్రత్తగా తీసుకోవాలని, రిపేరు చేసేటప్పుడు రక్షణ కవచాలు చెప్పులు, బ్లౌజులు తప్పనిసరిగా ధరించాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం కనబరిచిన తప్పనిసరిగా ప్రమాదం కొనితెచ్చుకోవడం జరుగుతుందని అన్నారు. శిక్షణా కేంద్రంలో మొక్కలు నాటి,రెండు నెలలు శిక్షణ తీసుకున్న యువకులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో జేడీఎం హరికృష్ణ, నరేష్ కుమార్ సెంటర్ హెడ్, శిక్షకుడు శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ అజయ్ కుమార్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ జోష్ణ దేవి మరియు ఇబ్బంది బలరాం, సుమన్, శిక్షణ తీసుకున్న యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరి పంచాక్షరయ్యను కలిసిన ఎమ్మెల్సీ తాతా మధు



**బూర్గంపహాడ్,డిసెంబర్ 13, (ప్రజాజ్యోతి):**

తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్యను ఎమ్మెల్సీ తాతా మధు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బూర్గంపాడు మండలం ఇరవెండిలోని పంచాక్షరయ్య నివాసంలో ఆయనను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు జలగం జగదీష్, కామిరెడ్డి రామకొండారెడ్డి,తాళ్లూరి శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకై సర్వే

**ఇల్లందు, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల కోసం శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు వెంగళరావు కాలనీలో సర్వే నిర్వహించారు. 11వ వార్డు లో చాలామంది నిరుపేదలు ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్నారని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు జెకె శ్రీనివాస్,గోచికొండ శ్రీదేవి, ఐజాక్, ఎల్లయ్యలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా నిరుపేదలైన కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కట్టించేందుకు కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఇంచార్జ్ ఉపేందర్, ప్రజలు పాల్గొన్నారు.

# ఎంఎస్ ఎంఈ యూనిట్లు నెలకొల్పుకుని ఆర్ధికంగా ఎదగాలి

**–ఐటీడీఏ పీవో రాహుల్**

**భద్రాచలం, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):**



ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా సబ్సిడీపై రుణాలు పొంది చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకుని లబ్దిదారులు మార్కెట్ కు అనుగుణంగా వెసులుబాటు కల్పించుకుని ఆర్థికంగా ఎదగాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా చిన్న తరహా పరిశ్రమలు నడుపుతున్న లబ్దిదారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ ఏ పరిశ్రమ కోసం సబ్సిడీపై రుణం పొందారో ఆ యూనిటిపై ప్రత్యేక శ్రద్ధ చూపి తప్పనిసరిగా నడిపించి ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. వీటికి రిజిస్ట్రేషన్ నుంచి మార్కెటింగ్ చేయించడం వరకు ఐటీడీఏ సహకారం ఉంటుందన్నారు. ఈ యూనిట్ల ద్వారా పదిమందికి ఉపాధి కల్పించినప్పుడే ఆ యూనిట్లు సక్రమంగా పనిచేస్తాయని గుర్తుచేశారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు యూనిట్ల మంజూరుకు ఐటీడీఏ ఎప్పుడూ సహకారం అందిస్తుందని, వీటిని సక్రమంగా నడుపుతూ మహిళలు, నిరుద్యోగులు ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ , ఎఫ్ఏవో ఉదయ్ కుమార్ , జేడీఎం హరికృష్ణ, వివిధ మండలాల నుంచి వచ్చిన ఎంఎస్ఎంఈ లబ్దిదారులు పాల్గొన్నారు.

# బంద్రుగొండలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**–నిమ్మల రాంబాబు**

**పాల్వంచ(రూరల్),డిసెంబర్13 (ప్రజాజ్యోతి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామంలో మంచి నీటి సమస్యపై జనరల్ బాడీ నిర్వహించిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ(సి పి ఐ)నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ,గత కొంతకాలం నుండి గ్రామంలో మిషన్ భగీరథ నీరు సరిపడ రాకపోవడం,గ్రామంలో ఉన్న మూడు చేతిబోర్లు కూడా సరిగా పని చేయకపోవడం వలన గ్రామస్తులు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. పలుమార్లు అధికారులకు తెలియజేసినా చూస్తాం – పరిష్కరిస్తాం అంటూ చెబుతున్నారే తప్ప పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు,తక్షణమే బంద్రుగొండ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించకపోతే సంబంధిత కార్యాలయాల ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు, బంద్రుగొండ గ్రామంలో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు గౌరవనీయులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విన్నవించగా వారు సానుకూలంగా స్పందించినారని ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ద్వారా విన్నవించేందుకు గ్రామస్తుల వద్ద సంతకాల సేకరణ నిర్వహించడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ సభ్యులు,గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయోత్సవం

**పాల్వంచ,డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):**



కేటీపీఎస్ 6వ దశలో 11వ యూనిట్ వంద రోజులు నిరంతరం కొనసాగిన సందర్భంగా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 6వ దశ చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. ధర్మారావులకు అసోసియేషన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మేక ప్రభాకర్ మాట్లాడుతూ,సమిష్టి కృషితోనే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని చెప్పారు.ఇలాంటి మరిన్ని విజయాలను సాధించేందుకు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కూరపాటి రమేష్,వరికూటి శ్రీనివాసరావు,రజిత,దాసరి వెంకటేశ్వర్లు,కీర్తి భాగ్యరాజు,పోదెం కృష్ణ,కన్నయ్య,తంబాల వెంకటేశ్వర్లు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేటీపీఎస్లో ధర్నా

**పాల్వంచ,డిసెంబర్13 (ప్రజాజ్యోతి):**



ప్రైవేటీకరణ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా!(న్ సి సి ఓ ఈ ఈ ఈ)పిలుపు మేరకు (టీ జి పి ఈ జె ఎ సి) ఆధ్వర్యంలో తెలంగాణలో రాష్ట్ర వ్యాప్త విద్యుత్ సంస్థలలో ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది,దీనిలో భాగంగా కేటీపీఎస్ కాంప్లెక్స్ లోని అంబేద్కర్ సెంటర్ నందు జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి (టీఈఈ) 1104 యూనియన్ సంపూర్ణ మద్దతు తెలిపి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది,ఈ కార్యక్రమంలో జెన్కో అధ్యక్షులు కేశబోయిన కోటేశ్వరరావు,రీజినల్ కార్యదర్శి కంటే రాజేందర్, రామకృష్ణ,రవీందర్ రెడ్డి,రాజేష్,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సంచార ముస్లిం తెగల సంఘం అధ్యక్షుడిగా బాద్షా

**చంద్రుగొండ, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంచారం ముస్లిం తెగల సంఘం అధ్యక్షుడిగా ఎస్ డి బాద్షాను ఎన్నుకున్నారు. శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సైదా ఖాన్ ఆధ్వర్యంలో కొత్త కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా బిలాల్ ,మహమ్మద్ రఫీ, సెక్రెటరీగా షేక్ ఖలీద్ పాషా, జాయింట్ సెక్రటరీగా హెచ్డిపీర్ మహమ్మద్, షేక్ మదార్ ,కోశాధికారిగా షేక్ వలీ పాషా ,ఆర్గనైజర్ సెక్రెటరీగా షేక్ అబ్దుల్ కరీం, గౌరవ సలహాదారులుగా అబ్దుల్ జలీల్ తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# బూత్ స్థాయి నుంచి బీజేపీను బలోపేతం చేస్తాం

భద్రాచలం టౌన్,డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి )



బూత్ స్థాయి నుండి బీజేపీ ను బలోతం చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్,బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అంతర్గత ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్ గౌడ్ లు అన్నారు .శుక్రవారం కుంజా ధర్మానివాసంలో మండల బిజెపి అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు అధ్యక్షతన భద్రాచలం నియోజకవర్గ స్థాయి బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కేవలం సంవత్సర కాలంలోనే మన తెలంగాణలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన నిరంకుశత్వ, నియంతృత్వ విధానాలతో తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నదని, అలానే గత బిఆర్ఎస్ పార్టీని కూడా నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు లేరని, రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, అందుకు ఇప్పటినుంచే బిజెపి కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయినుండి పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేయాలని అన్నారు . బిజెపి పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలను ఎల్ల ప్పుడూ పార్టీ గుర్తించి వారికి అండగా ఉంటుందని, కేవలం కార్యకర్తల కృషి వలనే కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రాగలిగామని, అలానే తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి రావాలంటే మనం ఇప్పటి నుంచే పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్ట పరుస్తూ, అందరం కలిసి సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు .బిజెపి జిల్లా సభ్యత ఇంచార్జ్ శ్రీ రాజేష్, బిజెపి జిల్లా క్రియాశీలక సభ్యత్వం ఇంచార్జ్ కొదమసింహం పాండురంగచార్యులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్,సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శులు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భద్రాచలం టౌన్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి )




పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ తోటమల్ల రమకి వినతి పత్రం అందించారు. సిఐటియు నాయకులు నకరికంటి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారం చేపట్టాక దానిని విస్మరిస్తున్నారు అని విమర్శించారు. అదేవిధంగా కోడుగుడ్డు ధర మార్కెట్లో ఏడు రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం ₹ 5 చెల్లిస్తుందని ఆ డబ్బులు కూడా సమయానికి చెల్లించక 8 నెలలుగా పెండింగ్లో పెడుతుందని విమర్శించారు. కార్మికుల పస్తులు ఉంటూ పిల్లలకు వండి పెట్టాలా అని అన్నారు.ప్రభుత్వ అధికారులు సత్వరమే స్పందించి మధ్యాహ్న భోజన కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ నాయకురాలు పిలక శివ కుమారి సిఐటియు నాయకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వంగ మద్ది రాములు దశ దినకర్మల్లో పాల్గొన్న-రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ,డిసెంబర్13 (ప్రజా జ్యోతి ):



పాత పాల్వంచ గడియ కట్ట లోని మైసమ్మ తల్లి దేవాలయం వ్యవస్థాపకులు వంగ మద్ది రాములు దశ దినకర్మల సందర్భంగా శుక్రవారం గడియ కట్ట లోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన చిత్రపటానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆయన కుమారుడు వంగమద్ది రమేష్‌కు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న,కందుకూరి రాము, వై వెంకటేశ్వర్లు,డిష్ నాగేశ్వరరావు,బొందిలి శేషగిరిరావు, పాశం నరసయ్య,మసనం శరత్,బర్ల పాపారావు,మంగ్యా నాయక్,ఘడదేశి వెంకట్, కోసూరి కిరణ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదానానికి వితరణ



భద్రాచలం, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి ):

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానానికి ఏపీలోని కృష్ణా జిల్లా గన్నవరం రాయల్ నగర్ కు చెందిన కస్తాల వెంకటప్రకాష్ దంపతులు శుక్రవారం రూ.1,00116లు ఆలయ అధికారులకు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రయంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## రెండు వ్యవసాయ విద్యుత్ మోటార్ల చోరీ

చంద్రుగొండ, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి ):



చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన కందిమల్ల శీను, ఎర్రబోయిన మల్లయ్య కు చెందిన రెండు విద్యుత్ మోటార్లు చోరీకి గురయ్యాయి. బాధితుల కథనం ప్రకారం రైతుల పొలాల వద్ద ఎద్దుల వాగులో వ్యవసాయ సాగునీటి అవసరాల కోసం రెండు మోటార్లను అమర్చారు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు రెండు మోటార్లను చోరీ చేశారు బాధిత రైతులు మల్లయ్య, శ్రీను లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## పార్టీ మారిన పాత నాయకులదే పెత్తనం

### కష్టపడ్డ వారికి పార్టీలో ప్రాముఖ్యత లేదు

### మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ ఆవేదన

జూలూరుపాడు,డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి )



మాజీ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్ నాయక్ శుక్రవారం విలేకరులకు ప్రెస్ నోట్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన తన ఆవేదనను వ్యక్తం చేస్తూ వివరాలను వెల్లడించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కష్టపడి కార్యకర్తలు పని చేశారని. కష్టపడ్డ వారికి పార్టీలో గుర్తింపు లేకుండా పోతుందని పార్టీ మారిన పాత నాయకులే వచ్చి పెత్తనం చెలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరోజు ప్రచారంలో ఇప్పుడున్న నాయకుల్లో ఏ ఒక్కరు కనిపించలేదని అధికారం వచ్చిన తర్వాత కాకుల్లా వచ్చి ప్రత్యక్షమవుతున్నారని ఆయన విమర్శించారు ఇప్పటికైనా నాయకులు అసలు పార్టీ కోసం పని చేసిన నిజమైన కార్యకర్తలు ఎవరో గుర్తుంచుకోవాలని కష్టపడ్డ నాయకులకు అన్యాయం చేయవద్దని అధికారం రాగానే కొత్త వ్యక్తులకు ప్రాముఖ్యత ఇవ్వొద్దని ఈ విషయమై జిల్లా నాయకులకు వివరిస్తానని చెప్పారు.

# వలస ఆదివాసీల కుల ధ్రువీకరణ పత్రాలపై జాప్యం ఎందుకు..?

### –టిజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు

చర్ల, డిసెంబర్ 13, (ప్రజా జ్యోతి ):




ఆదివాసీలు బ్రతుకుతెరువు కోసం చత్తీస్ ఘఢ్ రాష్ట్రము నుండి వలస వచ్చి ఏజన్సీ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న వలస ఆదివాసిలకు కులదృవీకరణ పత్రాలు మంజూరు చేయడంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరి ఏమిటని టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు అన్నారు. చర్ల మండలంలోని బస్టాండ్ సెంటర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు కుల దృవీకరణ పత్రాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి పిల్లల చదువుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆయన అన్నారు.గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తామని చెప్పుకునే ప్రభుత్వం వెంటనే వలస ఆదివాసీలకు కుల దృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే టీజేఎస్ ఎమ్మెల్సీ కోదండ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు చర్లలో డిగ్రీ కళాశాల మంజూరు కోసం కృషిచేస్తున్నామని ఇప్పటికే ఫైల్ ముఖ్యమంత్రి టేబుల్ వద్దకు చేరిందని అన్నారు.డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థుల కల నెరవేరనుందని అన్నారు. ఏజన్సీ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారానికి టిజెఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బరగడ దేవదానం, డివిజన్ పార్టీ నాయకులు రేపాక రామారావు, రఘునాథపాలెం మండల కార్యదర్శి ఉన్నం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడి ప్రాంతంలోనే ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మించాలి

**ఇల్లందు, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:**

మున్సిపల్ పరిధిలోని 2వ వ వార్డులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మంజూరైన ప్రైమరీ హెల్త్ సెంటర్ ను హనుమాన్ గుడి ప్రాంతం లోనే నిర్మించాలని దళిత నాయకుడు, టియంఆర్పిఎస్ ఇల్లందు నియోజక వర్గ అధ్యక్షుడు భోశాల దుర్గారావు కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బస్తీ దావఖానను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లు అలోచించి ఇల్లందులపాడు హనుమాన్ గుడి ప్రాంతంలోని ఎస్సీ కాలనీ సమీపంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తాము ఎంతో వెనుకబడి ఉన్న ఈ ప్రాంతంలో ఉన్నామని దళిత కాలనీ సమీపంలో హనుమాన్ గుడి ప్రాంతంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మించడం శుభపరిణామని తెలిపారు. ఎట్టి పరిస్థితిలోనైనా ఇల్లందులపాడులోని హనుమాన్ గుడి ప్రాంతం లోనే ప్రైమరీ హెల్త్ సెంటర్ ను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. హనుమాన్ గుడి ప్రాంతంలో నిర్మించే ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మించే విషయంలో మేమంతా అండగా ఉంటామని తెలిపారు.

## తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా బాదావత్ భద్రు





**ములకలపల్లి, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడిగా ములకలపల్లి ఆర్ ఐ బాదావత్ భద్రు, ప్రధాన కార్యదర్శి గా భద్రాచలం ఆర్ ఐ గుండు రాజులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.గురువారం కొత్తగూడెంలో జరిగిన జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో టిజిటీఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ రాములు, టిజిఆర్ఎస్ఏ ప్రధాన కార్యదర్శి వి బిక్షం, వి ఆర్ ఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికే ఉపేందర్ టిజిటిఏ రాష్ట్ర కోశాధికారి శంకర్ సమక్షంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షుడిగా ములకలపల్లి ఆర్ ఐ బాదావత్ భద్రు, ప్రధాన కార్యదర్శిగా గుండు రాజులు ఆర్ ఐ భద్రాచలం, మహిళా అధ్యక్షురాలు గా ఎల్ ప్రసన్న డిటి చంద్రుగొండ, కోశాధికారిగా అపక రమేష్ ఆర్ ఐ పినపాక,లతో పాటు మిగిలిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం / డిసెంబర్ 13 ( ప్రజాజ్యోతి ):** టియూడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ – 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టియూడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ – 143 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ – 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మోటమర్రి రామక్రిష్ణ, ప్రచార కార్యదర్శులు చింతలచిరం జీవి, కృష్ణంరాజు, సాక్షి బ్యూరో ఇన్చార్జి గోవిండ్, సాక్షి రాము, నమస్తే తెలంగాణ వీరూ నాయక్, మన తెలంగాణ క్రాంతి, శేఖర్, ప్రజాజ్యోతి బ్యూరో అశోక్, కెరటం శామ్, రాజ్ న్యూస్ కొట్టి నవీన్, యాకుబ్ పాషా, బాలకృష్ణ, సూర్య పత్రిక సురేష్, సర్వేష్, శ్రీకాంత్, నాగరాజు, రాజ్ కుమార్, సురేందర్, చావ పాపారావు, నరసింహ, చాంద్, ధర్మ, కలకొని నరేష్, మొగిలి, కోటేష్ యాదవ్, కనకరావు, కంచు శ్రీను, జనంసాక్షి రమణ, జిల్లా కమిటీ పాల్గొన్నారు.



# వ్యవసాయ కళాశాలలో 60 ఏళ్ల ఉత్సవాలు ఈ కళాశాలకు ఎంతో విశిష్టత ఉంది

**.. డిఎస్ఏ జెల్లా సత్యనారాయణ**

**అశ్వారావుపేట, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి:**



స్థానిక వ్యవసాయ కళాశాల 60 ఏళ్ళ ఉత్సవాలకు సిద్ధమవుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జారే ఆదినారాయణ రానున్నట్లు డిఎస్ఏ జెల్లా సత్యనారాయణ తెలిపారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని రాజేందర్ నగర్ తరువాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేటలో వ్యవసాయ కళాశాల 35 సంవత్సరాల క్రితం ప్రారంభమైందన్నారు. గత 35 సంవత్సరాలుగా ఇక్కడ విద్యను అభ్యసించిన అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నత శాఖలకు అధికారులుగా ఉన్నారన్నారు. మంత్రిగా తుమ్మల నాగేశ్వరావు చూపిన ముందుచూపే నేడు ఈ కళాశాల ఎంత అభివృద్ధి సాధించిందన్నారు.నేడు 69ఏళ్ల ఉత్సవాలలో భాగంగా శాస్త్రవేత్తలతో రైతులకు వారి సమస్యలపై ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని అలానే కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు సైతం ఇస్తామన్నారు వ్యవసాయానికి సంబంధించి ఈ వేదిక దగ్గర 30స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నాడు వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నేడు 60 ఏళ్ల ఉత్సవాలకు హాజరు కావడం ఇప్పుడు వ్యవసాయ మంత్రిగా ఉండడంతో ఈ కళాశాల మరింత అభివృద్ధికి దోహదం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, బండి భాస్కర్ ,మొగాళ్లపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ, చౌదరి, కె వి సత్యనారాయణ, జీవన్ రావు, పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# సింగరేణి కార్పొరేట్ మెయిన్ వర్క్ షాప్ లో రక్షణ పక్షోత్సవాలు

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 13 ( ప్రజాజ్యోతి ):**

ఈ నెల 09.12.2024 నుండి డిసంబర్ 21.12.2024 వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, వర్క్ షాప్ లలో 55 వ రక్షణ పక్షోత్సవాలు –2023 నిర్వహించటం జరుగుతుంది. శుక్రవారము సింగరేణి కార్పొరేట్ పరిధి లోని మెయిన్ వర్క్ షాప్ లో 55వ రక్షణ పక్షోత్సవాలు –2023 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ జిఎం(ఈ&ఎం) పి.జే.ఫిజరల్డ్ , తనిఖీ బృందం వారిని ఏజిఎం(ఈ&ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్ ఆహ్వానించారు. తొలుత కన్వీనర్ జిఎం(ఈ&ఎం) పి.జే.ఫిజరల్డ్ రక్షణ పతాకాన్ని ఆవిష్కరించి మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులందరించే అందరిచే రక్షణ ప్రతిజ్ఞను చేపించారు. అనంతరం శాంతి కి ప్రతీకగా పావురాలను ఎగురవేసి, మెయిన్ వర్క్ షాప్ ఆవరణలో మొక్కలను నాటారు. కన్వీనర్ జిఎం(ఈ&ఎం) పి.జే.ఫిజరల్డ్ ,ఇతర తనిఖీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ వ్యాప్తముగా ప్రతి ఏడాది రక్షణ వారోత్సవాలను జరుపుకుంటున్నామని అదే విధముగా ఈ ఏడాది రక్షణ పక్షోత్సవాలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ రక్షణ చర్యలలో ప్రతీ ఒక్క ఉద్యోగి పాల్గొనాలని, పాల్గొనటమే కాకుండా పని ప్రదేశాలలో అదే విధముగా ప్రతిరోజూ మన జీవితం లో కూడా రక్షణ చర్యలను పాటించాలని తెలిపారు. పని ప్రదేశాలలో వ్యక్తిగత రక్షణ చర్యలను పాటిస్తూ మన తోటి ఉద్యోగులు కూడా రక్షణ చర్యలను పాటించే లా చూడాలని, ప్రతి ఉద్యోగి సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై అవగాహన కలిగి ఉండాలని తద్వారా సింగరేణి సంస్థను ప్రమాదరహిత సింగరేణి గా మార్చగలమని తెలిపారు.అనంతరం మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు రహదారి భద్రత, పని ప్రదేశాలలో తీసుకొనవలసిన రక్షణ చర్యల పై నాటకాన్ని ప్రదర్శించారు.సింగరేణి వ్యాప్తంగా కాలనీలలో తీసుకునే ఎలెక్ట్రిక్ రక్షణ చర్యలకు గాను కార్పొరేట్ ఏరియా మెయిన్ వర్క్ షాప్ కు గత ఏడాది జరిగిన 54 వ రక్షణ పక్షోత్సవాలు –2022 లో మొదటి బహుమతి సాధించిన మెయిన్ వర్క్ షాప్ టీమ్ కు ట్రోఫీ, ప్రశంసా



పత్రాన్ని ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వేంకటేశ్వర రావు అందించారు. రక్షణ తనిఖీ బృందం మెయిన్ వర్క్ షాప్ లోని పని ప్రదేశాలలో తీసుకునే రక్షణ చర్యలు, కార్పొరేట్ పరిధిలోని సబ్ స్టేషన్, కాలనీలలోని ఎలక్ట్రిక్ లైటింగ్ లను ప్రత్యక్షముగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో జిఎం(ఈ&ఎం) వర్క్ షాప్ & ఎనర్జి మేనేజ్మెంట్ పి.జే.ఫిజరల్డ్, ఏజీఎం(మెయిన్ వర్క్ షాప్) పి.రాజీవ్ కుమార్, ఏఎస్ఓ ఎం.వేంకటేశ్వర రావు, తనిఖీ బృందం ఎస్ఈ(ఈ&ఎం) నరేందర్ కుమార్, ఎస్ఈ(ఈ&ఎం) ఎస్టిపిపి పి.అప్పా రావు, డివై.ఎస్ఈ(ఈ&ఎం) ఎస్టిపిపి ఎం.రాకేశ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్ కుమార్, ఫోర్మెన్ ఆర్ఆర్టి జి.నాగసాయి సందీప్, వర్క్మెన్ ఇన్స్పెక్టర్ (మెకానికల్) జి.కోదండరామ్, వర్క్మెన్ ఇన్స్పెక్టర్ (ఎలెక్ట్రికల్) కే.మదన్ గోపాల్, గుర్తింపు సంఘం (ఏఐటినయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, డివై.ఎస్ఈ(ఈ&ఎం) లు ఏవిమ రావు, నరేష్ బాబు, ఇతర ఇంజనీర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొత్తగూడెం అగ్రస్థానంలో నిలవాలి

### నాణ్యతతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి

### జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎస్ డి.ఎం.సుభానీ

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబ రు 13( ప్రజాజ్యోతి ):**

సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి ని చేరుకోవడంలో కొత్తగూడెం ఏరియా ముఖ్య పాత్ర పోషించాలని జనరల్ మేనేజర్(కోఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియాలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా సత్తుపల్లి లోని జేవీఆర్ ఓపెన్ కాస్టు ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి అనంతరం జేవీఆర్ సీహెచ్పీకి వెళ్లారు. బొగ్గు రవాణా తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలని సూచించారు. అనంతరం అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులతో మాట్లాడుతూ... బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. వచ్చే వేసవిలో బొగ్గు డిమాండ్ను దృష్టిలో ఉంచుకొని థర్మల్ కేంద్రాలకు కొరత లేకుండా బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలన్నారు. ప్రత్యేకంగా బొగ్గు రవాణాలో ఏ సమస్యలు లేకుండా చూసుకోవాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మరింత పకడ్బందీగా పర్యావరణ హిత చర్యలు అమలు తెలుపుతూ నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రైల్వే వ్యాగన్ల ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా పై ఆయన అధికారులతో సమీక్షించారు. ఆర్థిక సంవత్సరం లో ఇంకా మిగిలి ఉన్న 100 రోజుల కాలంలో మరింత పకడ్బందీగా బొగ్గు రవాణా లక్ష్యాలను జరపాలని చూపించారు. కొత్తగూడెంలోని కిష్టారం ఓపెన్ కాస్టు ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి బొగ్గు ఉత్పత్తి కార్కల ాపాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, డీజిఎం (ఈ & ఎం) జే.వి.ఆర్ సి హెచ్.పి కే.సోమశేఖర రావు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

